# చందూ! ఓ బంధూ!

మెతుకు మనోహరరెడ్డి

బాంబే,
సాకినాకా,
10—2—84

ప్రియబాంధవీ!

జ్ఞాపకమున్నానా? నీవు వ్రాసిన ఆ ఉత్తరాన్ని ఎన్ని సార్లు చదివానో? నాకిక వ్రాయకూడదని నిర్ణయించు కున్నావా! అంత కోపం ఏమిటే! ఈ వారంలోగా నీ నుండి జవాబు రాకపోతే నేనిక రానే రాను. మీ బావిలోకి నీళ్ళొచ్చాయా! శ్రీనాథుడు రాయలసీమలో పసగంగా రంభయయిన పికులే పిడుకున్ అన్నాడు. నేనేమో నామాపురంలో పసగంగా రంభయయిన నీళ్లే మోయున్ అంటాను. మీ ఇంటి ముందరి పున్నాగ చెట్టు పూయడం లేదని వ్రాశావు. నేను హార్టికల్చరిస్టునైనా బాగుండేది. అనవసరంగా ఇంజనీరింగ్ చదివాను. ఈ రోజు ఒక పూవును, చేమంతి పూవును నీ జడలో తురుముకో, నీ జడలో పూవుగానైనా ఉంటాను.

వేయి కళ్ళతో వేచి చూస్తాను, నీ జాబుకోసం

నీ ప్రియాతి ప్రియమైన
హర

* * *

నామాపురం
20—2—84

బావా!


నమస్తే! మనం చిన్నప్పుడు ఆడుకొన్న స్థలాలు నన్ను నీ ఆలోచనా వలయాల్లో ముంచుతున్నాయి. నిన్నేడిపించాలని ఉత్తరాలు వ్రాయడం లేదు. మా గడపలో నిల్చొని చూస్తే, చెరువు, దాని ఆవల కొండ, కొండ ప్రక్కన మామిడి తోపులు, అబ్బా! గాలివచ్చినా, వాన వచ్చినా మీరే వచ్చారనిపిస్తుంది. మనం నక్షత్రాలమైనా బావుండేది. హాయిగా ఆకసంలో ఒకరి ప్రక్కన ఒకరం అచిరకాలంలో ఉండేవాళ్లం. బావా! మనం చిన్నప్పుడు ఆడుకున్న నీలికమలాల తటాకపుటొడ్డు నీ జ్ఞాపకాల తెరలలోకి లాగుతున్నది. ఈ ఏకాంత వాసం నేను భరించలేక పోతున్నాను. ఈ నిట్టూర్పులతో ఇంకెన్నాళ్ల వాంతాడు ఉత్తరం వ్రాస్తారు కదు.

నీ ప్రియమైన
చందు

బాంబే,
సాకినాకా
4—3—84

చందూ!

నీవీమధ్య కవయిత్రి వయ్యావేమిటే! ఏకాంతమనేది ఆ వాయు సమీరాల లో కవిత్వం రాస్తూ గడపడానికి చాలా ఉపయోగపడుతుంది.. ఊరపిచ్చుకల గురించి వ్రాయ లేదేమి! నేను విహంగాన్నైనా బాగుండేది — ఎంచక్కా ఎగిరొచ్చి నీ ప్రక్కన వాలేవాన్ని. చందూ! నీవు సూర్యోదయ సమయాన, నిర్జన సైకతాల్లో, వెన్నెల్లో, నీరెండలో జ్ఞాపకమొస్తున్నావు, పర్వత సానువుల్లో, సరస్సుల్లో, వృక్షతతుల్లో నదీ ప్రవాహంలో నీ రూపం కంటున్నాను. పుష్పగుచ్ఛాన్ని చూచినప్పుడు మలయ మారుతం వీచినప్పుడు, మగతగా ఉన్నప్పుడు నీ జ్ఞాపకాల శ్వాసానుశ్వాసల్లో ఉంటున్నాను. నీ పెదవిపై చిర నవ్వును నేను. నీ కురుల్లోని ముంగురులను నేను. నీ కనుపాపను నేను. అలా ఊహించుకొనైనా ఆనందిస్తున్నాను.




ఎప్పుడన్నా తీరిక దొరికితే చదువుతున్నావా, లేదా? ఈ డిగ్రీ చాలు, చదివిన భారత చరిత్ర నేర్పిన పాఠాలు జీవితంలో గుణపాఠాలు అనుకుంటున్నావా? చందూ! ఉత్తర మెంతని వ్రాయను. ఏమని వ్రాయను, శరీరాలు వేరుగా ఉన్నా— మన ఆత్మ ఒకటే.

నీ జాబుకోసం చకోరినౌతాను.

నీ బావయ్య

* * *

నామాపురం
20—3—84

ప్రియమైన బావయ్యకు ప్రేమతో,

మీరలా కవిత్వం వ్రాస్తే నాకు అనుమానం వేస్తున్నది. ఏదో చేసే వాళ్లే అలా వర్ణిస్తారు. మీరు ఆ జనారణ్యంలో ఎలా ఉంటున్నారు! నేను చిన్నప్పుడు బాంబేలో ఒక సంవత్సరము ఉన్నాను. అబ్బా! మలాడ్‌లో— అంధేరీలో ఆ జనం, అంతా ఆటోమాటిక్, ట్రేన్ ఎక్కడం, దిగడం. మీ సాకినాకాలోనే కదూ, పార్క్‌డేవీస్ ఫార్మస్యూటికల్ కంపెనీ ఉంది! ఆ మల్టీ నేషనల్ కంపెనీలో అమ్మాయిలు చాలా ఫాస్ట్. ఈ రెండు జడలు వేసికొనే మరదలు నచ్చక, ఆ బాబ్డ్ హేర్, ఘుడీదార్ పైజామాల్లోని మహారాష్ట్రియన్, గుజరాతీ పార్సీ అమ్మాయిల కళ్లల్లోకి చూచేవు సుమా?

నవరంగ్—నటరాజ్ సినీస్టూడియోలు చూశావా! లీనా చందావర్కర్‌ను అక్కడే చూశాను. అబ్బా ఎంత అందంగా ఉంటుందో? మౌసుమీఛటర్జీ. మున్ — మున్ సేన్ అంటే నాకు చాలా ఇష్టం. పిచ్చి అభిమానం. వాళ్ళంటే ఇష్టమని వాళ్లతో పోల్చితే ఊర్కోను సుమా? మన ఇంటి ముందరి చెరువులో సాయంత్రం కొంగలు ఎగురుతూ వచ్చి అలా— అలా అలల్లో తేలియాడుతూ ఒడ్డున ఉన్న తుమ్మ చెట్టుపై వాలి కొంగల చెట్టులా అనిపించేలా కూర్చుంటాయి, నన్ను ఊహాలోకాల్లో ముంచడానికి. మనం మొదట, యౌవనాంగనంలోని మొదటి పర్వంలో, మన కళ్ళతో మాట్లాడుకునే వాళ్ళం. అబ్బా! ఎంత మధుర మైనది ఆ మౌన భాష! అక్కడ బాంబేలో ఇన్ని రోజులు ఒక్కడు ఎలా ఉంటున్నాడు, నీకు సవతి పోరు తెచ్చేలా ఉన్నాడు అని అమ్మమ్మ, నానమ్మలు నన్ను బాంబే ప్రయాణం కట్టమంటున్నారు. కాని నా బావ మీద నాకు చాలా నమ్మకం ఉన్నది.

బావా ఉత్తరం వ్రాస్తావు కదూ?


నీ ప్రియమైన మరదలు
చందు

* * *

బాంబే,
సాకినాకా,
30—3—84

ప్రియా! చందూ!

పిచ్చిదానా! నా మీద నమ్మకం లేదా? మనింటి నుండి వచ్చేటప్పుడు, నా బ్రీఫ్ కేసులో నీ తల వెంట్రుక ఒకటి వచ్చింది. దాన్ని చాలా భద్రంగా దాచాను. నవ్వుతున్నావా? కొంచెం ఆపుకో! ప్రతిరోజు ఆ వెంట్రుకను తాకి నీ ఊహల్లో తేలి పోతున్నాను. ఓ రోజు నేను బాత్‌రూమ్ నుండి వచ్చేసరికి మా రూమ్‌మేట్ అడిగాడు "ఇంత పెద్ద వెంట్రుక ఎలా వచ్చిందని, ఏమైనా షికార్లు చేస్తున్నావా!" అని బయటకు పారేశాడు. ఏమీ చెప్ప లేక, సతమతమయ్యాను. ఆ రోజు చాలా బాధ పడ్డాను "సారా




ఆకాశ్" సినిమాలో హీరో భార్య మీద గల ప్రేమ బహురమ్యంగా చిత్రీకరించాడు భాను ఛటర్జీ, రాజేంద్రయాదవ్ వ్రాసిన నవల అది. భార్య పుట్టింటికి పోయిన తర్వాత, భర్త పుస్తకాలు వెతుక్కొనేటప్పుడు జడపిన్ను దొరుకుతుంది. దాన్ని చాలా భద్రంగా దాచుకుంటాడు. పడుకొనేటప్పుడు చేతిలో జడపిన్నును పట్టుకొని నిద్రపోతాడు. భార్య ఉన్నప్పుడేమో మాట్లాడడు. రాకేశ్ పాండే, మధు చాందాలు బాగా నటించా రు. సినిమా చూస్తున్నంత సేపు నిన్ను మధుచాందాగా ఊహించుకొన్నాను. చందూ? నీకేమో వ గౌసమీ అంటే ఇష్టం, నాకేమో శ్రీదేవి అంటే ఇష్టం, నాకు అపర్ణాసేన్ కూడా చాలా ఇష్టం. 36 చౌరంఘీలేన్ చూచిన తర్వాత.

ఇక ఉత్తరం వ్రాయ ననుకుంటున్నాను.

నీ ప్రియాతి ప్రియమైన

హార

* * *

నామాపురం

10—4—84

ప్రియ బాంధవా!

నేను, నా జ్ఞాపకాలు నీకంత అనుభూతి నిస్తున్నాయా? నేను ఉల్లాసలోకంలో ఉండలేకపోతున్నాను.. నీ క్రీ గంట వెలిసిన చూపుల్లో అపురూప రమణిగా ఉండాలను కొంటున్నాను. పత్రాల చాటున ఫలాల్లాంటి తల్లివాటు బిడ్డలం, ఏ కష్టనిష్ఠూరాలు తెలియక ఈ వియోగ బాధను అనుభవించ లేకపోతున్నాం. నీ కోసం నా ఎదురు చూపులు, నిట్టూర్పులు, ఆలోచనలు, కలలు, నా మనస్సును కకావికలు చేస్తున్నవి. మీరు ఆ చదువు ఆపి వచ్చేయండి. మీ అన్నదమ్ములందరు చదివితే ఈ భూమిని ఎవరు సేద్యం చేస్తారు. ఈ వ్యవసాయం ఏం కావాలి! హాయిగా మన చేల దగ్గరే పర్ణశాల వేసికొని అక్కడే మీరు—నేను ఓ లోకంగా ఉందాము. ఈ లోకానికి, ఈరణగొణధ్వనులకు, ఈ కృత్రిమత్వానికి దూరంగా ఉందాము. నీ చిన్నప్పటి ఊకదంపుడు ఉపన్యాసాలేమయ్యాయి! ఒక సామాన్య రైతు బిడ్డలా జీవిస్తానన్న వాడివి, పట్టణ జీవితం పగిలిన అద్దం వంటిదని నాతో ప్రతి దినం వాదించే వాడివికదా. ఎందుకోసం హాస్టల్లో ఉంటూ — అలా చదువుతూ నాకు వియోగబాధను కల్గిస్తున్నావు. ఇంత ప్రేమలోను, నాలో ఏదో దిగులు, భయం, విషాదం గూడు కట్టున్నది, మీరు పర్వతమైనా బాగుండేది నేను ఈ వర్ష ఋతువులో మరాలరూప అంబర చర నీలి మేఘాన్నై నీ కస్తూరి దేహాన్ని కౌగిలించుకొనే దాన్ని. అంచెలంచెలుగా, అలలు అలలుగా, సుదూర తీరాల నుండి పూల ఘుమ ఘుమలు తెరలు తెరలుగా నీ మధుర స్వప్నాల్లో తేలియాడిస్తున్నది. మీరు వస్తే ఇక్కడ పూలు పూస్తాయి. ఆపూసిన పూలను కోసి నా జడల్లో తురుమువచ్చు. ఈ జీవితం ఇంత వ ర్ణవిహీన మైనదని మీ ఆబ్సెన్స్‌లో తెలియవచ్చింది. మీరు ఆ జనారణ్యంలో మరచిపోయారు. ఔనా బావా?

నీ మరదలు

చందు

* * *

బొంబే,

సాకినాకా

20—4—84

చందూ!

నిజంగా నిన్ను కష్ట పెడుతున్నాను కదూ? సత్యవాడ ఇందిరాదేవి వ్రాసిన "బాబు కోసం" లోని సంభాషణలు మన జాబుల్లోని హృదయ ప్రకంపనల్లాగానే ఉన్నాయి. నీవు నాతో సిగరెట్టు త్రాగొద్దని ప్రమాణం చేయించుకొన్నావు. అందరు గేలి చేస్తున్నారు. నాకు చిన్నప్పుడే పెళ్లి అయిందంటే ఎవరు నమ్మడం లేదు. ప్రక్కమీద నీ జ్ఞాపకాలతో నిద్దుర రాక ప్రక్కలు మార్చి— మార్చి ఎముకలు నొప్పి పెడుతున్నాయి. ఉత్తరం వ్రాస్తావు కదూ?

నీ ప్రియమైన

హార.

* * *

నామాపురం.

5—5—84

ప్రియమైన శ్రీవారికి,

మీరందరి ముందు "జోరూకా గులామ్" లా నటించడం ఏమి బాగోదు. నా మధురమైన క్షణాలన్నీ నీ సాంగత్యం లోనే. బావా "లడికియోంకే దుఃఖ్ అజబ్ హోతేహై: సుఖ్ ఇస్‌సే అజబ్ — హమ్‌స్ రహీహై ఔర్ కాజల్ భీగ్‌తా హై సాథ్ సాథ్" (ఆడ పిల్లల దుఃఖం చాలా విచిత్రమైనది, సుఖం అంతకన్నా విచిత్రమైనది. వాళ్ళ కళ్ళ కాటుక కూడా వాళ్ళ సుఖ దుఃఖాలను చూచి నవ్వుతుంది) బావా నీరాక కోసం కళ్లల్లో వత్తులు వేసికొని





చూస్తాను. మీరు పెళ్లి నన్ను చేసికోను చేసికోను అని మరీమరీ కోరి చేసుకున్నారు" షదీ ఢిల్లీకా లడ్డూ హై జో ఖాతాహై వో పచ్‌తాహై జో నహీ ఖాతాహై వోభీ పచ్‌తా హై" (పెళ్లి ఢిల్లీ లడ్డు వంటిది. దాన్ని తిన్నవారు పశ్చాత్తాప పడతారు— తినని వాళ్లు పశ్చాత్తాప పడతారు) బావా? నీవు శ్రావణ మేఘానివైనా బాగుండేది. వ ర్షించడానికి ఇక్కడికి వచ్చినప్పుడైనా కలిసే వాళ్లం. బావా! మన పెళ్లి రోజు ఎప్పుడో గుర్తుందా?

నీ చందూ

*  *  *

బొంబాయి,
సాకినాకా.
20—5—84




ప్రేమ మయికి,

ఏమిటి షాయిరీ వ్రాస్తున్నావు. వియోగం అంత బాధగా ఉందా? చిన్నప్పుడు బెట్టు చేసే దానివి కదా? నీవు ఆ రెండు జడలు వేసికోకుంటే నేను నీ వంకే చూసే వాడిని కాదేమో? నన్ను పిచ్చి వాన్ని చేసినవి అసలు నీ చారడేసి కళ్ళు, నేనెన్నో సార్లు నిన్ను నీలిరంగు పట్టు చీరను కట్టుకోమని, చెవుల మీదగా వెంట్రుకలు దువ్వుకోమని వేడుకొన్నాను. కాని నా ఈ చిన్ని కోరికను నీవు తీర్చ లేదు. అలా జడలు వేసికొంటే బాగుండవని, ఆ చీర నీకు నచ్చదని అన్నావు. చందూ? నీ ముంగురులను సవరించాలని, నీ నొసటిని ముద్దించుకోవాలని, నీ పాపట సింధూరం దిద్దాలనిపిస్తున్నది.

అయినా నా పిచ్చిగాని చిన్నప్పటి ప్రేమ నీకు నా మీదలేదు. నేను నిన్ననే పోవాయి సరస్సుకు వెళ్ళాను. అక్కడ ప్రశాంతమైన వాతావరణంలో ఒక చిన్న గుట్ట మీద ఒక శివాలయమున్నది. ఎందుకో ఈ బైరాగి జీవితానికి స్వస్తి చెప్పి పూర్తిగా సన్యాసి జీవితం స్వీకరించాలని నిర్ణయించుకున్నాను.

నీ వాడు
హర

*  *  *

నామాపురం,
5—6—84

బావ గారూ!

దయచేసి సన్యాసం స్వీకరించగూడదు. నాకు చాలా వెదు పేరొస్తుంది. ఈ రాక్షసి ఎంత కష్ట పెట్టిందో, వాడు పారి పోయాడని లోకులు నన్ను ఆడి పోసికుంటారు. అయినా నిన్ను సన్యాసుల్లో కలవ నివ్వ డానికే నా నేను పెళ్ళిచేసికొన్నది! మన పెళ్లి రోజుకు తప్పక రావాలి. మన పెళ్లి వర్షాకాలంలో జరిగినా ఎంత జన సందోహమో? "ఏ వెడ్డింగ్ ఆనివర్సరీ ఈజ్ ది సెలబరేషన్ ఆఫ్ లవ్ ట్రస్ట్, పార్ట్‌నర్‌షిప్ టాలరెన్స్ అండ్ టెనాసిటీ, ది ఆర్డర్ వారీస్ ఫార్ ఎనీ ఇయర్"

కాని బావా "ఇన్ అవర్ కేస్ ది ఆర్డర్ డస్‌నాట్ వారీ ఫార్ ఎనీ గివెన్ ఇయర్" కానా బావా?

ఈ దీనురాలిపై దయదలచి పెళ్లి రోజు నాటికి వస్తావు కదూ.

భిక్షుకి
చందు

*  *  *

బొంబాయి.
సాకినాకా.
15—6—84

ఓ చంద్ర వదన గారూ!

ఎందుకంత ఖచ్చితంగా రోజులను లెక్క పెడుతున్నావు! అయినా నేను వస్తే నాకు కానుక ఏమిటి! తేరే ఉల్జే—ఉల్జే గైసూ, తేరే మాతే పే రంగత్, తేరే సుబాహ్ బతా రహాహై తేరే రాత్ కీ ఫసానా?" (నీ చెదరిన ముంగురులు, నీ నుదుటి అంతటా అంటిన కుంకుమ, నీ రాత్రి జరిగిన సంగతిని ఉదయాన్నే చెప్తున్నాయి) నేనున్నప్పుడు ప్రతీ ఉదయాన నిన్ను చూసి అలా అనుకొనే వాన్ని. తప్పకుండా పెళ్లిరోజు కన్నా ముందుగానే వస్తున్నా సన్యాసం స్వీకరించడం లేదు..

నీ శ్యామల వర్ణుడు
హరుడు

*  *  *

నామాపురం
25—6—84

బావా!

మీరు ఉమర్ ఖయ్యాం అయి పోయినట్టున్నారు. నేను మాత్రం రుబాయత్‌ను కాలేను. అంత పచ్చి శృంగార గీతాలు వ్రాసే హుషార్ కల్గడానికి ప్రేరణ నేనా, శ్రీదేవియా! బాబు మీకు పుణ్యం వుంటుంది గాని ఆ చదువు మానేసి వచ్చేయండి. ఆ త్రాగుడు కవిత్వం ఉత్తరాల్లో వ్రాయకండి. మీరు పద్మినీ కొల్హాపు రితో నన్ను పోల్చినా సహిస్తాను. బాల్యంలో లాగా అలక పాన్పుపై పవ లించరమ్మని బతిమిలాడు కుంటున్నాను. వేడుకొంటు న్నాను. మన పెళ్లి రోజు గుర్తుంది కదా? వచ్చేయండి.

నీ ప్రియమైన
మరదలు

*  *  *

బాంబే,
సాకినాక,
30—6—84

ప్రియబాంధవీ!

నేను నీ ఉత్తరం చదివి, నెబ్యులాలను, పుల్సార్లను, సిగ్నస్—ఏ నక్షత్ర రాశిని దాటి సూపర్ మాన్‌లా నీతో వాహ్యాళి కెళ్ళినట్లు కలగన్నాను. నేను పదాలన్ని అయిపోతాయి పెద్ద ఉత్తరం వ్రాస్తే. నీ మీద కవిత్వం రాయాలి వచ్చిన తర్వాత. ఈ రోజే బయలుదేరుతున్నాను. నేను వచ్చేదాకా పున్నాగ చెట్టు క్రింద కూర్చొని వేచి చూస్తావా? మంజు నిన్ను చూచి నవ్వుకుంటుంది.

నీ ప్రియమైన
బావయ్య

*  *  *

సమయం: సాయంత్రం
దినం: 1—7—84.
స్థలం: నామాపురం.

"అక్కయ్యా! మినార్ ఎక్స్‌ప్రెస్ — బాంబే — హైద్రాబాద్ ట్రేన్ యాక్సిడెంట్ పూనా దగ్గర" అంటూ కర్ణ పరిగెత్తుతూ వచ్చాడు. "బావయ్య నిన్నటి ట్రేన్‌లోనే వస్తే ఈ రోజు ఇక్కడికి వస్తాడు" అంటూ వేయి దేవుళ్ళకు మొక్క నారంభించింది చందన, బావ య్య క్షేమంగా ఉండాలని. "నేను పూనా వెళ్తాను ఈ టెలీగ్రావ్ రైల్వే డిపార్ట్‌మెంట్ నుండి వచ్చింది. బావ య్య హాస్పటల్లో ఉన్నాడని" అంటూ కర్ణ దుఃఖంతో తయారీలో ఉన్నాడు.

"నేనెవరికి నష్టం చేయలేదు. దేవుడెందుకింత కష్ట పెట్టాలనుకున్నాడో" "అక్కయ్యా! అంతా మంచి జరుగుతుంది" అంటూ కర్ణ బయలు దేరాడు.

ఏం పాలుపోక చందన దైన్యం ఉట్టిపడేలా శూన్యంలోకి చూస్తూఉండి పోయింది. దుఃఖం ఆపుకోలేక వెక్కి— వెక్కి ఏడుస్తూ ఉంది.

*  *  *


సమయం: ఉదయం..
దినము:2—7—84

# మహిషాసురమర్దని

అది సుపార్శ్వముని ఆశ్రమం. ఆ సమీపంలోనే దితి తపమాచరిస్తోంది. ఇంద్రుని పీచమణచగల కుమారుణ్ణి పొందటమే దితిధ్యేయం.

ఇంద్రుని చేతిలో దైత్యులంతా పరాజితులవుతున్నారు.

దితి తీవ్ర తపస్సు వలన కలిగిన మహోష్ణ ప్రభావం వలన ముల్లోకాలూ కళపెళా కాగిపోసాగాయి. సుపార్శ్వముని ఆవేడిని తట్టుకోలేక దితిపై కోపించి "పుత్రుని కోసం నువ్వు తపస్సు



చేస్తున్నావు గదూ? మహిషుడు జన్మిస్తాడు ఫో?" అని శాపం ఇచ్చాడు.

దితి తన తపస్సును కొనసాగించింది. బ్రహ్మ ప్రత్యక్షమయ్యాడు. "నీ కుమారుని ముఖం మాత్రమే మహిషంలాగా ఉంటుంది" అని వరం ఇచ్చాడు.

మహిషాసురుడు జన్మించాడు. పెరిగి పెద్దవాడయ్యాడు. జరిగిన సంగతి తల్లి వల్ల విన్నాడు. తన ముఖాన్ని స్మరించి విచారించాడు. దేవతలపై పగబట్టాడు.

మహిషాసురుడు శివుని గూర్చి ఘోర తపమాచరించాడు. పరమశివుడు ప్రత్యక్షమయ్యాడు. "మరణ రాహిత్యం ప్రసాదించు" అని వేడుకున్నాడు అసురుడు.

"పుట్టిన వారికి గిట్టక తప్పదు. కాబట్టి న్యాయసమ్మతమైన వరం కోరుకో?"

మహిషాసురుడు ఆలోచించాడు. తననెవరు చంపగలరు! దేవతలో... మనుష్యులో? ఎవరైనా పురుషులే ఇందుకు ప్రయత్నిస్తారు?

"దేవాధి దేవా? నాకు మరణమంటూ ఉంటే అది స్త్రీ చేతిలో ఉండేటట్లు అనుగ్రహించండి?"

శంకరుడు వరమిచ్చాడు.

ఇక మహిషాసురుని దుశ్చేష్టలకు అడ్డూ ఆపూ లేకుండా పోయింది. దేవతలను పీల్చి చెండాడసాగాడు.

ఇంద్రాదులు భయభ్రాంతులయ్యారు. దిక్పాలురకే దిక్కూ మొక్కూ లేకుండా పోయిందంటే ఇక సామాన్యుల సంగతి చెప్పేదేముంది.

దేవతల కొక్కటే ఆలోచన. మహిషుడు స్త్రీ చేతిలో గాని చావడు. ఎవరా స్త్రీ!

దేవతలలో ఉన్న నారీ తేజస్సులనన్నిటిని ఒక్కచోటికి తెచ్చారు. అన్ని శక్తులనూ సమ్మేళనం చేశారు. ఆ శక్తులలో నుండి ఒక మహోద్భుత దివ్య స్త్రీ స్వరూపం ఆవిర్భవించింది.

త్రిమూర్తులు ఆ దివ్య శక్తికి జేజేలుపలికారు. దేవతలు తమ ఆయుధాలనామెకు అర్పించారు. ఆ మహాదేవికి వాహనం సింహం? పురుష పుంగవులనే లెక్కచేయని దున్నతలకాయవాడు ఆడుదానిని లెక్కచేస్తాడా! ఆ దేవితో తలబడ్డాడు. దేవి త్రిశూలంతో మహిషాసురుని మర్దించింది. దేవగణం హర్షధ్వానాలు చేసింది. ముల్లోకాలూ మహిషాసురుని మరణాన్ని పర్వదినంగా భావించి సంబరాలు సాగించా యి?

— సారా

ఫోటోలు : వై. సుధాకర్ (జమ్‌షెడ్‌పూర్

స్థలం: నామాపురం

"రైలు ప్రమాదంలో మరణించిన వారి పేర్లలో బావయ్యది ఉంది" అంటూ ఏడుస్తూ మంజు, చందన చెల్లెలు వాళ్ళనాన్నతో ఏడుస్తూ చెప్పింది. చందన ప్రక్కపై నుండి లేవలేదు. శోక దేవతలా ఉంది. ఇంటిల్లి పాది శోకతప్తులయ్యారు. ఊరువాడ జను అయ్యారు.

ఓదార్చేవారు — ఏడ్చేవారు — నిట్టూర్పులు విడిచేవారు — వేదాంతం చెప్పేవారు — అందరు జీవన రహస్యం చెప్పేవాళ్ళ — ఆ ఇల్లంతా అదోలా చేసారు.

వీళ్ళందరు ఆశ్చర్యంలో మునిగేలా ఖంగుమనే కంఠంతో హర ఇంట్లోకి అడిగిడుతూనే "ఇలా ఏడుస్తూ కూర్చున్నారేమిటే"! అన్నాడు మంజు "చందక్కయ్యా!

చందక్కయ్యా! బావయ్య వచ్చేశాడు. పేపర్లో మీరు..." అందరు ఒకేసారి సంగతంతా చెప్పేశారు. "చందక్కయ్య మొన్నంతా పున్నాగ చెట్టుకిందే మీరాక కోసం చూస్తూ ఉండి పోయింది" నిన్న కర్ణన్నయ్య టెలిగ్రామ్ చూచి "పూనా వెళ్లాడు — మీరు రైల్వే హాస్పిటల్లో ఉన్నారని" అంటూ మంజు గుక్క తిప్పకోకుండా మాటాడేసింది సంతోషాన్నాపుకో లేక.

హర నన్ను మాటాడనియ్యండి. నేను నిజంగానే అదే ట్రేన్‌లో టికెట్ బుక్ చేశాను. కాని సెలవు ఇవ్వలేదు మా బాస్ — కాన్సిల్ చేద్దామని విక్టోరియా

టర్మినస్‌కు వెళ్ళాను. అక్కడ ఎవరో హైదరాబాద్ ఆసామి చాలా అందంగా ఉన్నాదులే — నా రిజర్వేషన్ కాన్సిల్ చేయనీయక నా పేర తను ప్రయాణం

చేస్తానన్నాడు. అర్జెంట్ పని మీద హైదరాబాద్ వెళ్ళాల్సి వస్తుందని. టిక్కెటు రిజర్వ్ చేయించలేదని విన్నవించుకున్నాడు. నాకు డబ్బులెలాగయినా వస్తున్నాయి కదా అని సరే అన్నాను. నా పేరు మీద ప్రయాణం చేశాడు. నేనేమో పదిహేను రోజుల ముందు రిజర్వ్ చేయించేనుటిక్కట్టు చాలా సౌమ్యునిలా ఉన్నట్టు జ్ఞాపకం. అందగాడు కూడా. మరణం అలా వ్రాసి ఉంది పాపం"

చందన, హరను ఓ మూల నుండి పరిశీలిస్తున్నది — ఈ హఠాత్పరిణామానికి, స్వప్నమా, నిజమా అనుకుంటూ.

హర, చందన వైపు చూసి మనస్సులో అనుకున్నాడు. "రాణీలా లావెక్కి పోయిందేమిటే—అయినా అందం ఇంకా ఎక్కువయింది"

మిగిలిన విషయాలు మనకు అవసరం లేనివి — చదవకూడనివి — అందరికి తెలిసినవి.

*